# ఏపీలో శాంతి భద్రతలపై వైయస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి ఆందోళన

**లోక్ సభలో రూల్ 377 ద్వారా కేంద్రం దృష్టికి మిదున్ రెడ్డి అక్రమ అరెస్టు అంశం**

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక స్పెషల్ ఫోకస్ .



ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతి భద్రతల అంశాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం మేటర్ అండర్ రూల్ 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు క్షీణించాయని, పరిస్థితి విషమంగా మారిందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రమాదకరమైన దాడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఈ సమావేశాలలో తనతో పాటు ఉండాల్సిన తన సహచరుడు, రాజంపేట ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పి.వి.మిథున్ రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం గురించి ప్రస్తావించారు. ఇదొక్క సంఘటనే కాదని, ఇవన్నీ కుట్రల శ్రేణిలో భాగమని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిని బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఇవన్నీ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలుగా భావించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు.


www.asthram.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం
30 జూలై
2025

సంపుటి : 01 సంచిక : 01 పేజీలు : 08 వెల:2/-


# నయా ప్లాన్

- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ రంగంలోకి కేసీఆర్
- ఆగస్టు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



**బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట**

హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ బీసీ నేతలతో కలిసి ఢిల్లీలో రాష్ట్రపతిని కలవడానికి నయా ప్లాన్ చేశారు. ఆగస్టు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వాడానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు - మిగతా3లో

# కాలుష్యరహితంగా హైదరాబాద్



- హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం
- వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు
- మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. హైదరా బాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులని ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు.



# 'రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది'

- బీజేపీలో చేరేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు
- నాతో కొంతమంది కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతున్నారు
- పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికిని కోల్పోతుంది
- తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తూనే ముస్లింలకు 10 శాతం ఇవ్వడం న్యాయం కాదు

ఖమ్మం


దేశం కోసం, రైతుల కోసం పని చేసే పార్టీ బీజేపీ అని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా కాబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం పర్యటనలో ఉన్న ఆయన మాట్లాడుతూ.. ' బీజేపీలో చేరేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు. నాతో కొంతమంది కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికిని కోల్పోతుంది. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తూనే ముస్లింలకు 10 శాతం ఇవ్వడం న్యాయం కాదు. - మిగతా3లో

**గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదు**

స్పష్టం చేసిన స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్

## 18 ఏండ్ల తర్వాత.. జులై నెలలోనే సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత

- జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి
- ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో.. ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు
- ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులు



## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం



- ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రిజవిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నది
- ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుంది
- ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదు



**ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం**


## డీకే శివకుమార్ దూరం!

- అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు సీఎం వెల్లడి
- నిధుల కేటాయింపుకు సంబంధించి విధానసౌధలో సమావేశం కానున్న ఎమ్మెల్యేలు
- డీకే శివకుమార్ దూరంగా ఉండటంపై కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆందోళన

# బుల్లెట్‌కు బుల్లెట్టే సమాధానం

**ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముహూర్తం కావాలా ఏంటి?**

- ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం
- ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్
- మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు
- ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది.
- ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు
- కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి.. మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది



*ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు.*

2లో..




**అభ్యర్థులు స్థానిక జూబ్లీహిల్స్ నియోజకవర్గంకి చెందిన వారే**

- ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం.
- సన్న వడ్ల కు 500 బోనస్ అందించాం
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్


జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు అజారుద్దీన్, నవీన్ యాదవ్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 కోట్ల ఉచిత టికెట్లు - మిగతా3లో



## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే

- భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు.
- మన సైనికుల్ని యుద్ధానికి పంపి.. వారి చేతులు కట్టేశారు: రాహుల్
- భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు
- ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్నించడం లేదు
- ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు.

# బుల్లెట్‌కు బుల్లెట్టే సమాధానం



**న్యూఢిల్లీ:** రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపుతో భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ఇతర ఎంపీలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు చెప్పలేదని స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై కొనసాగుతున్న చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు.

ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చపై మోదీ మాట్లాడుతూ.. ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం. ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్. మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది. ఉగ్రస్థావరాలను మనసైన్యం నేలమట్టం చేసింది. 140కోట్ల మంది భారతీయులు నాపై నమ్మకం ఉంచారు. సైన్యం వెనుక దేశ ఉంది. మతం కోణంలో పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. శత్రువుకు ఊహకు అందని విధంగా శిక్ష విధించాం. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.

### పాక్ బిత్తర పోయింది

'పహల్గాం ఉగ్రదాడికి ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పాం.. చేసి చూపించాం. పాక్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్‌లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్స్‌ను కూల్చేశాం. కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపాం. పథకం ప్రకారం ఆపరేషన్ సిందూర్. భారత్ ప్రతీకార చర్యలను చూసి పాక్ బిత్తర పోయింది. ఆపరేషన్ సిందూర్ ముందు పాక్ తేలిపోయింది.ఆపరేషన్ సిందూర్ ముందుకు బ్లాక్ మెయిల్స్ పనిచేయవని చూపించాం' అని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి

56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్ నాపై విమర్శలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదు.. దేశాన్ని సపోర్ట్ చేసింది. కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చు కానీ.. ప్రజల హృదయాల్లో నిలవలేదు.

### మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది

ఉగ్రవాదానికి ఊతం ఇస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌కు బదులిచ్చాం.మనం చేసిన దాడులనుంచి పాక్ ఎయిర్ బేస్‌లు ఇంకా కోలుకోలేదు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ 100శాతం విజయం సాధించాయి. సిందూ నుంచి సిందూర్ వరకు పరాక్రమాన్ని ప్రదర్శించాం. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది.

### పాక్ ప్రాధేయపడింది

ఉగ్రవాదులతో పాకిస్తాన్ బంధం బహిరంగ రహస్యమే. ఉగ్రవాదాన్ని అణిచి వేయడమే భారత్ లక్ష్యం. మన మిస్సైల్స్ పాక్ మూల మూలల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. మనం ఆపరేషన్ సిందూర్‌తో స్పందిస్తామని పాక్ కలలో కూడా ఊహించలేదు. ఆపరేషన్ సిందూర్‌తో సైనికులు పాక్ ఉగ్రవాదుల్ని చీల్చి చెండాడారు. ఇక చాలు అంటూ డీజీఎంవో సమావేశంలో పాక్ ప్రాధేయపడింది. మన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. దయచేసి ఇంక దాడులు ఆపండి అంటూ ప్రాధేయపడింది.

### ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు

ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు మాకు ఫోన్ చేయలేదు. మే9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాకు ఫోన్ చేశారు.నేను బిజీగా ఉన్నాను. వాన్స్ చాలాసార్లు నాకు ఫోన్ చేశారు. పాక్ భారత్‌పై భారీ ఎత్తున మిస్సైళ్లతో దాడి చేయబోతోందని వాన్స్ నాకు చెప్పాడు. పాక్ దాడి చేస్తే తిప్పి కొడతామని చెప్పాను. పాక్ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది. పాక్ అజెండాను ఇంపోర్ట్ చేసుకునే పనిలో కాంగ్రెస్ ఉంది. ఆపరేషన్ సిందూర్ దాడి తాలూకా ఫొటోలు కావాలని కాంగ్రెస్ అడుగుతోంది. పాక్ మళ్లీ దుస్సహానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

### మన దేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు

అధమ్ పూర్ బేస్‌పై దాడి అంటూ పాక్ అసత్య ప్రచారాలు చేసింది. ఆ మరుసటి రోజే నేను అక్కడి వెళ్లి మన సైనికుల్ని అభినందించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ దేశాన్నిపాలించింది. కానీ మనదేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు. పాక్ తప్పుడు వార్తల్ని కాంగ్రెస్ నేతలు ఇక్కడ ప్రచారం చేశారు. ఒక్క పాక్ మిసైల్ కూడా భారత్‌ను టచ్ చేయలేదు.

### ముమూర్తం కావాలా ఏంటి?

ఆపరేషన్ మహాదేవ్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆపరేషన్‌లో భాగంగా భారత్ సైనికులు పహల్గాం ఉగ్రవాదుల్ని హతమార్చింది. నిన్న టెర్రరిస్టులను ఎందుకు చంపారని విపక్షాలు అడిగాయి. ఎన్నిగంటలు ఆపరేషన్ మహాదేవ్ చేపట్టారని అఖిలేష్ యాదవ్ అడిగారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడానికి ఏమైనా ముమూర్తం కావాలా?

### కాంగ్రెస్‌ను పీవోకేను కోల్పోయాం

కాంగ్రెస్ విధానం వల్ల పీవోకే విషయంలో భారత్ మూల్యం చెల్లించుకుంటోంది. కాంగ్రెస్ హయాంలో భారత్ పీవోకేని కోల్పోయింది. కాంగ్రెస్ వల్లే పీవోకే మనకు కాకుండా పోయింది.నెహ్రూ చేసిన తప్పులకు భారత్ ఇప్పటికీ మూల్యం చెల్లిస్తోంది.కాంగ్రెస్ వల్ల 33వేల చదరపు అడుగుల భూభాగాన్ని భారత్ కోల్పోయింది. కచ్చతీవును శ్రీలంకకు ఇందిర గిఫ్ట్‌గా ఇచ్చింది. పీవోకేను ఎప్పుడు వెనక్కి తెస్తారని అడుగుతున్నారు. పాక్‌కు నీళ్లు అప్పగించి భారత్‌లో సంకటస్థితి సృష్టించారు. సింధూ ఒప్పందం లేకుండా భారీ ప్రాజెక్ట్‌లు వచ్చేవి. నీళ్లు కాదు.. కాలువలు తవ్వేందుకు నెహ్రూ పాక్‌కు నిధులిచ్చారు. నెహ్రూ పాక్ అనుకూల విధానాలతో నిధ మనది.. నీళ్లు మనది పెత్తనం వాళ్లదా. నీళ్ల వివాదాల పరిష్కార బాధ్యతల్ని నెహ్రూ వరల్డ్ బ్యాంక్‌కు అప్పగించారు.

### టెర్రరిస్టుల ఏరివేతలో ఆ రెండు ఆపరేషన్‌లది కీలక పాత్ర

ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభ లో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్ ఆపరేషన్ సిందూర్ కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ గురించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోదీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పీఓకేను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతామండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్ఎస్‌సీలో శాశ్వత సభ్యత్వం కోసం మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోదీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## ఆహ్వానం లేకుండా పాక్‌కు వెళ్లింది ఎవరు?

# సీజ్ ఫైర్ నిర్ణయం ఎవరిది?





పహల్గాం ఘటన.. పూర్తిగా భద్రతా వైఫల్యమేనని, పైగా అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో మండిపడింది. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా.. ఇటు లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, అటు రాజ్యసభలో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొని ప్రసంగించారు. పర్యాటక ప్రాంతంలో భద్రత లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ కేంద్రంపై ఆమె విమర్శలు గుప్పించారు. "ఈ అంశంపై రక్షణ శాఖ మంత్రి గంటసేపు మాట్లాడారు. అధికార కూటమి ఎంపీలు కూడా మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాదంపై పోరు, జాతీయ భద్రత, చరిత్ర.. ఇలా అంశాలన్నింటిపై మాట్లాడారు. కానీ, ఒక్క విషయాన్ని వదిలేశారు. అసలు ఆ దాడి ఎందుకు?.. ఎలా జరిగింది? అనేది.. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో కుటుంబ సభ్యుల కళ్లెదుటే 26 మంది చంపారు. అసలు ఆ ఉగ్రదాడి ఎందుకు.. ఎలా జరిగిందో మాత్రం కేంద్రం చెప్పడం లేదు. కశ్మీర్‌లో ఉగ్రవాదం ముగిసిన అంకమని, అక్కడ పర్యటించాలని ప్రభుత్వాలు కోరుతున్నాయి. కానీ.. జరిగింది మరొకటి. శుభం ద్వివేదీకి వివాహమై ఆరు నెలలే అయ్యింది. ఏప్రిల్ 22వ తేదీన అందరు పర్యాటకుల్లాగే ఆ జంట విహారంలో మునిగిపోయింది. సరిగ్గా అదే సమయంలో అడవుల్లో నుంచి వచ్చిన ఉగ్రవాదులు వాళ్లపై తెగబడ్డారు. భార్య కళ్ల ముందే శుభంను చంపేశారు. గంట వ్యవధిలో మరో 25 మందిని చంపేశారు. శుభం భార్య ఐశన్య ఓ మాట చెప్పింది.. నా కళ్ల ముందే నా ప్రపంచం చీకటి అయ్యింది. ఘటన సమయంలో అక్కడ ఒక్క భద్రతా సిబ్బంది లేరు. ఈ దేశం, ఈ ప్రభుత్వం మమ్మల్ని.. మా భద్రతను గాలికి వదిలేసింది అని. ఆమె అడిగిందే నేనూ అడుగుతున్నా..

ప్రతీరోజు 1,000 నుంచి 1,500 మంది పర్యటించే ఆ ప్రాంతంలో ఒక్క సైనికుడు కూడా కాపలాగా ఎందుకు లేడు?.

వాళ్లు ప్రభుత్వాన్ని నమ్మి అక్కడికి వెళ్తే.. ఈ ప్రభుత్వం దేవుడ్ని మీద భారం వేసి వాళ్లను అలా వదిలేసిందా?.

ఉగ్రదాడికి రక్షణమంత్రి, ఇంటెలిజెన్స్ చీఫ్ బాధ్యత వహించారా? రాజీనామా చేశారా?.

అసలు పౌరుల ప్రాణాలకు బాధ్యత ఎవరిది?. ప్రధానిదా?, హోం మంత్రిదా?, రక్షణ మంత్రిదా? ఎవరిది??

సెక్యూరిటీ మాట అటుంచి కనీసం ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాట్లు కూడా చేయలేకపోయారు?.

ఇది నిఘా సంస్థ వైఫల్యం కాదా?.. అంటూ ప్రియాంక గాంధీ మండిపడ్డారు.

ఆర్మీనో, కేంద్రమో ఈ నిర్ణయం తీసుకోలేదు. అసలు సీజ్ ఫైర్ ప్రకటన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎలా చేస్తారు?. పాక్ భారత్ కాల్పుల విరమణ ఒప్పందం అసలు ఎలా జరిగింది?. దీనికి ప్రధాని మోదీ సమాధానం చెప్పాల్సిందే అని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

ఇటు రాజ్యసభలోనూ కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై విరుచుకుపడ్డారు. "పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచం మొత్తం చూసింది. తమ తండ్రి తమ కళ్ల ముందే చనిపోవడం చిన్న పిల్లలు చూశారు. అసలు పర్యాటక ప్రాంతంలోకి టెస్టులు ఎలా వచ్చారు?. పహల్గాం ఉగ్రదాడి ముమ్మాటికీ భద్రతా వైఫల్యమే. దాడి జరగకుండా కేంద్రం ఎందుకు ఆపలేకపోయింది?. ఇంటెలిజెన్స్ వైఫల్యానికి బాధ్యులెవరు?.

.. పహల్గాం ఘటనలో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారు. పాకిస్తాన్‌కు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టలేరు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ. ఆ పార్టీకి చాలా చరిత్ర ఉంది. మేం ఎప్పుడూ పాక్‌కు సపోర్ట్ చేయలేదు. ఆహ్వానించకుండా పాక్‌కు వెళ్లడం సిగ్గుచేటు. మాపై నిందలు వేస్తూ.. పాక్ నేతలను కౌగిలించుకుంటారు. మీరు తప్పు చేసి మాపై అసత్య ప్రచారాలు చేస్తారా?. ఇదేనా మీ దేశ భక్తి. కాంగ్రెస్‌ను నిందిస్తూ ఎంత కాలం బతుకాలనుకుంటున్నారు?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువ అయ్యాయా? పహల్గాం ఘటన తర్వాత జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ప్రధాని ఎందుకు లేరు?. బీహార్ ఎన్నికల ప్రచారంలో ఎలా పాల్గొన్నారు?. ప్రధానికి దేశ భద్రత కంటే ఎన్నికల ర్యాలీలే ఎక్కువయ్యాయా?. దేశ భద్రత కంటే రాజకీయాలే ఎక్కువయ్యాయా?" అని ఖర్గే ధ్వజమెత్తారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్-భారత్ కాల్పుల విరమణను భారత విదేశాంగ శాఖ మంత్రో, ప్రధానినో, లేకుంటే రక్షణ మంత్రినో ప్రకటించలేదు. ఎక్కడో వాషింగ్టన్ నుంచి ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విమరణ తన విజయమేనని ట్రంప్ ఇప్పటిదాకా 29సార్లు ప్రకటించుకున్నారు. ఈ నా ప్రసంగం ముగిసేలోపు ఆయన మరోసారి ప్రకటించుకుంటే 30వ సారి అవుతుంది. అయినా ఆ నిజాన్ని కేంద్రం ఎందుకు ఒప్పుకోవడం లేదు అని ఖర్గే ఎద్దేవా చేశారు.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం




కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్ ఓటర్ల జాబితా ను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రిజవిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టంచేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారిస్తామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలో ఉన్న అనేక మంది ఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని పిటిషనర్‌లు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతో సహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్‌లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్‌లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డుకు, ఓటర్ ఐడీకి చోటు కల్పించాలని ఈసీని ఆదేశించింది.

## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ అంశానికి సంబంధించి పార్లమెంట్‌లో వాడివేడి మాటల యుద్ధం జరుగుతోంది. ఆపరేషన్ సింధూర్ చర్చలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ అటు రాజ్యసభ, ఇటు లోక్‌సభ వేదికగా ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీలు తమ మాటలతో కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడగా, ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సైతం ఆపరేషన్ సిందూర్‌పై ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. మన సైనికుల్ని యుద్ధానికి పంపి వారి చేతుల్ని కేంద్ర ప్రభుత్వం కట్టేసిందని మండిపడ్డారు. అందుకే మన యుద్ధ విమానాలు కూలాయన్నారు. రాహుల్ ప్రసంగిస్తూ.. ' భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు. ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్ని?ంచడం లేదు?, ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు. భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు. తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే. పహల్గామ్ సూత్రధారి పాక్ ఆర్మీ చీఫ్ మునీర్. మరి ట్రంప్‌తో కలిసి మునీర్ లంచ్ చేస్తారు. ఆయన్ని ట్రంప్ ఆహ్వానిస్తారు. ట్రంప్-మునీర్‌ల లంచ్ విషయాన్ని మోదీ ఎందకు ఖండించలేదు?, జై శంకర్ విదేశాంగ విధానం ఫెయిల్ అయ్యింది' అని రాహుల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం: రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు. కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

అస్త్రం
తెలుగు దినపత్రిక

# అభ్యర్థులు స్థానిక జూబ్లీహిల్స్ నియోజకవర్గంకి చెందిన వారే

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటి వరకు పూర్తయ్యే..6800 కోట్ల రూపాయలు విలువైన ఉచిత ప్రయాణం జరిగిందని మంత్రి అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం .లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నారు. రైతు భరోసా ,రైతు రుణమాఫీ..సన్న వడ్ల కు 500 బోనస్ అందించాం. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. హైదరాబాద్ నగరానికి సంబంధించి గత ప్రభుత్వం సిటీ అవతల కొల్లూరు లో ఇల్లు కట్టినారు..అక్కడ కి పోయే పరిస్థితి లేదు. వారి ఉపాధి ఇక్కడ.. వారి నివాసాలు అక్కడ ఉండలేకపోతున్నారు. ప్రభుత్వం వారు నివసించే దగ్గరే ఇల్లు కట్టాలని ప్రణాళికలు వేస్తుంది. స్థలాలు ఉన్న వారికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఎలా ఇల్లు ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నాం. హైదరాబాద్ లోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నూతన్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. హైదరాబాద్ లో దాదాపు 50 వేల రేషన్ కార్డులు వెరిఫికేషన్ పూర్తయ్యాయి..వాటిని పంపిణీ చేస్తాం. 2 లక్షల 80 వేల యూనిట్లు ఆరు కిలోల సన్న బియ్యం తీసుకునే అవకాశం పొందాయి. లక్షా 50 వేల కొత్త యూనిట్లు పేర్లు కొత్తగా రేషన్ కార్డుల్లోకి వచ్చాయి. రాజకీయాలకు అతీతంగా అర్హతలను బట్టి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తెలంగాణ వచ్చిన తర్వాత గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచాం. పెద్దలకు మాత్రమే పరిమితమైన సన్న బియ్యం పేదలకు పంపిణీ చేస్తుంది. హైదరాబాద్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అనేక ఫ్లై ఓవర్ లు అండర్ పాస్ లు , ఎస్టీపీలు, పార్క్ లు డ్రెయినేజీ లు నిర్మిస్తున్నాం. తెలంగాణ వచ్చిన తర్వాత హైదరాబాద్ కి కృష్ణ గోదావరి తప్ప అదనంగా ఒక్క చుక్క నీరు తేలేదు... కాంగ్రెస్ హయాంలో తెచ్చిన నీరు తప్ప మళ్ళీ రాలేదు. గోదావరి ఫేజ్ 2 కింద 15 టీఎంసీ ల నీళ్ళు తెచ్చే ప్రక్రియ కొనసాగుతుంది. హైదరాబాద్ నగరం పెరుగుతుంది . వాటర్ హార్వెస్టింగ్ చేసి అండర్ గ్రౌండ్ వాటర్ పెంచడానికి అవగాహన కల్పిస్తున్నాం. హైదరాబాద్ కాలుష్య రహితంగా మారుస్తున్నాం.. రింగ్ రోడ్డు లోపల ఈవి, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో లు మాత్రమే అనుమతులు ఇచ్చాం. ఆర్టీసీ బస్సులు కూడా ఎలక్ట్రిక్ బస్సులు మారుస్తున్నాం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెరుగైన సేవలు అభివృద్ధి కోసం అధికార పార్టీకి గెలిపించండని అన్నారు. గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నాం. ప్రజయుత కార్యక్రమాలు చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. ముఖ్యమంత్రి, సహచర మంత్రుల సహకారంతో క్షేత్ర స్థాయి ఎలో పరిశీలిస్తున్నాం అభివృద్ధి చేస్తున్నాం. అభ్యర్థులు స్థానిక జూబ్లీహిల్స్ నియోజకవర్గం కి చెందిన వారే ఉంటారు. అభ్యర్థులు ఎవరున్నా అందరూ కలిసి పనిచేస్తారు..టికెట్ ఎవరు అనేది పార్టీ నిర్ణయిస్తుంది. ఆశావహులు అన్ని డివిజన్ లలో వుంటారు. పార్టీని బలోపేతం చేస్తారు. బయట వారికి టికెట్ ఇవ్వం.. అందరం కలిసి పనిచేస్తాం. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. అభ్యర్థుల పై సర్వే జరుగుతుంది ఎవరు మెరుగ్గా ఉంటే వారికి అవకాశాలు వస్తాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నాం. ఇక్కడ కూడా గెలుస్తాం. స్థానిక ప్రజలతో మమేకమై.. వారికి అందుబాటులో ఉన్నవారికి అవకాశం ఇస్తామన్నారు. పార్టీ నేతల సమన్వయం కోసం ఆరుగురు కార్పొరేషన్ చైర్మన్లు ముగ్గురు మంత్రులం మా ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకుపోతున్నాం. ప్రజా సమస్యల పరిష్కారం అయి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలిపించండి. అందరం ఐక్యంగా పోరాడతామని అన్నారు.

# గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదు

హైదరాబాద్ : గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుందంటూ కొంత మంది సోషల్ మీడియా వేదికగా లేని పోని గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీ పెద్దలు తనను పిలుస్తారన్నారు. తన బాధలు వారికి చెప్పిన తర్వాత తాను బీజేపీలో తిరిగి చేరే అంశంపై క్లారిటీ ఇస్తానని చెప్పారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీజేపీ అభ్యర్థి వ్యక్తిగతంగా పిలిస్తే.. వెళ్లి ప్రచారం చేస్తానని తెలిపారు.బీజేపీ రాష్ట్ర నాయకత్వం తనను గుర్తించకపోయినా.. తనను గుర్తించే వాళ్లు చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. వారంతా బయటకు వచ్చి మాట్లాడటానికి భయపడుతున్నారన్నారు. తాను వెళ్లి ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేస్తే అక్కడ బీజేపీ ఓటు బ్యాంక్ చాలా బాగా పెరిగిందని వివరించారు. తనపై ఎవరు ఎన్ని కుట్రలు చేసారో అన్ని తనకు తెలుసునని చెప్పారు.కేంద్ర మంత్రులు తనతో టచ్‌లోనే ఉన్నారని చెప్పారు రాజాసింగ్. తాను శివసేన, టీడీపీ, జనసేనలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. ఈ వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఇవన్నీ బీజేపీకి మిత్రపక్ష పార్టీలేనని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ కొత్త అధ్యక్షుడు రామచందర్ రావు బాగానే పని చేస్తున్నారంటూ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయన నేతృత్వంలో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

**అసలు జరిగింది ఇది..**


హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఇటీవల ఎన్నిక జరిగింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వం ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. అయితే అదే సమయంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం ఈ పదవికి నామినేషన్ దాఖలు చేసేందుకు అనుచరగణంతో కలిసి పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. అయితే ఆయన్ని పార్టీ కార్యాలయం లోపలికి వెళ్లకుండా సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపం చెందారు.అనంతరం అక్కడే బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి, నాయకులకు ఒక దణ్ణం అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా లేఖను పార్టీ అగ్రనాయకులకు పంపారు. వారు వెంటనే దానిని ఆమోదించారు.

దీంతో గోషామహల్ ఎమ్మెల్యే మరో పార్టీలో చేరతారంటూ ఓ ప్రచారం అయితే ఊపందుకుంది. ఇది సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అయింది.మరోవైపు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో జూబ్లీహిల్స్‌తోపాటు గోషా మహల్ అసెంబ్లీ స్థానాలకు ఒకే సారి ఉప ఎన్నిక వస్తుందంటూ ఓ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు బీజేపీని విడిచి పెట్టవద్దంటూ ఢిల్లీలోని కొంత మంది ఆ పార్టీ నేతలు.. రాజాసింగ్‌కు సూచించినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా వారు పార్టీ అగ్రనాయకత్వంతో మధ్యవర్తిత్వం నెరుపుతున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ఎమ్మెల్యే రాజా సింగ్‌కు ఢిల్లీలోని బీజేపీ పెద్దల నుంచి పిలుపు వస్తుందని.. వారితో భేటీ తర్వాత మళ్లీ బీజేపీలో చేరే అంశంపై క్లారిటీ ఇస్తారనే ఓ చర్చ అయితే గోషామహల్‌లో సాగుతోంది. అదీకాక.. గత కొంత కాలంగా బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నట్లు ఒక ప్రచారం అయితే సాగుతోంది.

## ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం.. డీకే శివకుమార్ దూరం!

కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల ప్రకటించారు. ఆ నిధుల కేటాయింపునకు సంబంధించి సిద్ధరామయ్య విధానసౌధలో సమావేశం కానున్నారు. కీలక సమావేశానికి డీకే శివకుమార్ దూరంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని కొంతమంది కాంగ్రెస్ నాయకులు చెబుతుండగా, ఇదేం కొత్త కాదని అధికార వర్గాలు తెలిపాయి. గతంలోను తన పదవీ కాలంలో పలు సమావేశాలకు ఆయన దూరంగా ఉన్నారని చెబుతున్నారు. డీకే శివకుమార్ ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నారని, అందుకే ఆయన సమావేశానికి హాజరుకాలేకపోతున్నారని మరికొందరు అంటున్నారు. సాధారణంగా ఇలాంటి సమావేశాలు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయాల్లో జరుగుతాయి. ఈసారి విధానసౌధలో ముఖ్యమంత్రి ఛాంబర్‌లో నిర్వహిస్తున్నారు. డీకే శివకుమార్‌ను దూరం పెట్టడానికే విధానసౌధలో ఈ సమావేశం జరుగుతోందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

# మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి



**రంగారెడ్డి :** అభివృద్ధిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న నగరం హైదరాబాద్. అనేక మందికి ఉపాధి కేంద్రంగా మారింది. దేశ విదేశాల నుంచి ప్రజలు, ఉద్యోగులు, కూలీలు ఉపాధి నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. పర్యాటకంగా కూడా నగరానికి గుర్తింపు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తోంది. మరోవైపు కేంద్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరిస్తోంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సిగలోకి మరో నగ అలంకరించబోతోంది. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి విజయం తర్వాత, మీర్ ఆలం చెరువుపై రెండో కేబుల్?స్టేడ్ బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ వంతెన నగర రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే కాక, ఆర్థిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపును తీసుకొస్తుందని భావిస్తున్నారు.కొత్త కేబుల్?స్టేడ్ బ్రిడ్జి హైదరాబాద్‌లోని మీర్ ఆలం చెరువుపై నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడే ఎందుకు అంటే.. ఇది చింతల్‌మెట్ రోడ్‌ను బెంగళూరు నేషనల్ హైవేతో అనుసంధానిస్తుంది. ఈ వంతెన ఓల్డ్ సిటీలోని బహదూర్‌పురా ప్రాంతంలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడానికి రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటోంది. అంచనా వ్యయం సుమారు రూ.363 కోట్లుగా ఉండగా, వంతెన మొత్తం పొడవు 2.65 కిలోమీటర్లు, ఇందులో ప్రధాన వంతెన, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంప్‌లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌ను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ఒక కీలక దశ.మీర్ ఆలం చెరువు కేబుల్ బ్రిడ్జి నాలుగు లేన్ల హై?లెవల్ వంతెనగా రూపొందించబడుతుంది, ఇది రవాణా సౌలభ్యంతోపాటు చూడడానికి ఆకర్షణగా కూడా ఉంటుంది. ఈ వంతెన డిజైన్‌లో దుర్గం చెరువు వంతెన లాంటి ఎక్స్‌ట్రాడోస్డ్ కేబుల్?స్టేడ్ సాంకేతికతను అనుసరించే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో రంగురంగుల లైటింగ్, ఆధునిక డిజైన్‌తో ఈ వంతెన నగరంలోని పర్యాటక ఆకర్షణలకు మరో మణిహారంగా మారనుంది. నాలుగు లేన్‌ల డిజైన్ రద్దీని తగ్గించి, సమర్థవంతమైన రవాణాను సాధ్యం చేస్తుంది. తక్కువ పిల్లర్లతో నిర్మాణం జరిగేలా రూపొందించబడి, చెరువు పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. వంతెన చుట్టూ వినోద కేంద్రాలు, వాణిజ్య కార్యకలాపాల అభివృద్ధికి ఊతం ఇస్తుంది. స్థానిక ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ ప్రాజెక్టును స్వాగతిస్తూ, ఇది స్థానికులకు వినోద, ఆర్థిక అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు.

## 18 ఏండ్ల తర్వాత.. జులై నెలలోనే సాగర్ 26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత



**నల్లగొండ :** నాగార్జున సాగర్ నిండు కుండలా మారడంతో.. ఆ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అయితే జులై నెలలోనే 26 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం 18 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి. ఇక సాగర్ గేట్లు ఎత్తడంతో.. ఆ దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ దృశ్యాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధిస్తూ, మరోవైపు ఫొటోలకు ఫోజులిస్తూ ఎంజాయ్ చేశారు. ఇవాళ ఉదయం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొదట 14 గేట్లను తెరిచారు. సాయంత్రం నాటికి మొత్తం 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00 అడుగులు కాగా, ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. గేట్లను ఎత్తిన నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

**సాగర్ గేట్ల ఎత్తివేత.. మంత్రుల మధ్య గొడవ**

షెడ్యూల్ ప్రకారం నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా మంగళవారం ఉదయం 10 గంటలకు నాగార్జున సాగర్ గేట్లను తెరువాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటలకు అందరూ బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కానీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గంట ఆలస్యంగా 10 గంటలకు వచ్చారు. దీంతో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తాను నాగార్జునసాగర్‌కు రానని అలిగి బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లిపోయారు. దాంతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ మాత్రమే హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు వెళ్లారు.

## 'రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది'

-మొదటిపేజీ తరువాయి

బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. అలాగని మేము ముస్లిలకు వ్యతిరేకం కాదు. ఓబీసీ ద్వారా 10 శాతం రిజర్వేషన్ ముస్లింలకు ఉంది. బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోంది. రాష్ట్రంలో రైతు బంధు అయిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెరమీదకు రైతు బంద్‌ను తీసుకొచ్చారు. ఖమ్మం మున్సిపాలిటీ బీజేపీ పార్టీ కైవసం చేసుకోబోతుంది. మనలో ఏమైనా విభేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి పార్టీ కోసం పని చేయాలి. రాబోయే స్థానిక సంస్థల, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది' అని రాంచందర్ రావు జోస్యం చెప్పారు.

## నయా ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్, బీజేపీ నేతల వైఖరిని కేటీఆర్ ప్రశ్నించనున్నారు.

**బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం**

కాగా, బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్‌లో మంగళవారం బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగసు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్, బీజేపీలు కలిసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టి కాంగ్రెస్ తప్పుకుంటోందని మండిపడ్డారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు ఆపాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు.

## రేవంత్ చేయి పట్టుకోనున్న రాజాసింగ్ !



**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన తరువాత ఆ ఎపిసోడ్ పూర్తయ్యిందని అందరూ భావించారు. కానీ బీజేపీలో ఒక కొత్త డ్రామాకు తెరలేచింది. రాజాసింగ్ రాజీనామా విషయంలో పునరాలోచించాలని ఆ పార్టీకి చెందిన ఒక కార్యకర్త ఆయనతో ఫోన్లో మాట్లాడిన ఆడియో క్లిప్ బీజేపీ లో మరో చర్చకు దారితీసింది. ఆయన పార్టీలో ఉంటేనే బాగుంటుందని కొంతమంది నాయకులు భావిస్తున్నట్లు వారి అంతరంగాన్ని ఆ ఆడియో క్లిప్ ద్వారా బహిరంగపరచినట్లు తెలుస్తోంది. దానికి తోడు ఎంపీ అరవింద్ సైతం ఒక మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజాసింగ్ ఒక మిస్డ్ కాల్ తో పార్టీలో తిరిగి జాయిన్ అవుతారని కామెంట్ చేయడంతో మళ్లీ చర్చ ఊపందుకుంది. అయితే తాను బీజేపీలో తిరిగి చేరే ప్రసక్తే లేదని రాజా సింగ్ ప్రకటించడంతో పాటు అందుకు చేస్తున్న ప్రయత్నాలపై ఆయన ఎదురుదాడికి దిగడంతో దాదాపు ఆయన పార్టీతో తెగతెంపులు చేసుకున్నట్లు తెలుస్తోంది.తాను తిరిగి పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు చేస్తున్న ప్రచారాన్ని ఫేక్ అంటూ తిప్పికొట్టారు. పార్టీలో ప్రస్తుతం పరిస్థితి బాగోలేదని, రాష్ట్రంలో పార్టీ అభివృద్ధిని కొంతమంది అడ్డుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.అలాగే మహిళా శక్తి పేరుతో కొంతమంది తనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం తప్పని, తన నుంచి ఎవరికి హాని జరగదని స్పష్టం చేశారు. అయితే గోషామహల్ నుంచి మాధవీలతకు ప్రాతినిధ్యం కల్పించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోందిబీజేపీలో కరుడుకట్టిన హిందుత్వ వాదిగా పనిచేసిన రాజా సింగ్ అధ్యక్ష స్థానం ఇవ్వలేదని రాజీనామా చేసినట్లు వచ్చిన ఆరోపణలు తిప్పికొడుతూ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ రాజీనామా చేసినట్లు బహిర్గతమయ్యాడు. అయితే కరుడుకట్టిన హిందుత్వ వాది ఆయన ఈ నాయకుడు ఏ పార్టీలో చేరే అవకాశాలున్నాయనే విషయమై చర్చ ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఎక్కువ అవకాశము ఉన్నట్లు గతంలో రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం తో పాటు, ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి పాలనపై ఆయన ప్రశంసల వర్షం కురిపించడం చూస్తుంటే ఎక్కువగా ఆయన ఆ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## తమ్ముడే కాలయముడయ్యాడు..

చివరికి కటకటాల పాలయ్యాడు..

ప్రియుడుతో ఫోన్ మాట్లాడినందుకు హత్య..

నిందితుడి అరెస్టు రిమాండ్...

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ నరసింహారావు..



సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :

నిన్న అక్క రుచితను హత్య చేసి నిందితుడుగా పరారిలో ఉన్న తమ్ముడు రోహిత్ ఎట్టకేలకు పోలీసులకు పట్టుబట్టాడు. మీడియా సమావేశంలో సీఐ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పరిధిలో పెంజర్ల గ్రామానికి చెందిన రాఘవేందర్ సునీత దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉండగా డిగ్రీ పూర్తి చేసి ఎంబీఏ అడ్మిషన్ కోసం వేచి చూసిన పెద్ద కూతురు రుచిత (21 ) గత కొన్ని రోజులగా అదే ఈర్లపల్లి గ్రామానికి చెందిన దినేష్ తో మధ్య ప్రేమ విహారం నడుస్తుండగా ఈ విషయంలో అనేకసార్లు గొడవలకు దిగిన ఇరు కుటుంబాలు. ఈ నేపథ్యంలో పెద్దల సమక్షంలో పంచాయతీకి పెట్టగా ఇకపై మాట్లాడుకోమని చెప్పిన యువతీ యువకుడు..మరల సోమవారం నాడు తల్లిదండ్రులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో రుచిత తనతో మాట్లాడుతుండగా అది గమనించిన రోహిత్ అక్కతో వాగ్వాదానికి దిగాడు. మళ్లీ అతనితో ఎందుకు మాట్లాడుతున్నావని తనతో గొడవ పెట్టుకున్నాడు. క్రమంలో ఆవేశంతో రగిలిపోయిన తమ్ముడు రుచిత గొంతును వైరు తో బిగించడంతో చనిపోయినట్లు తెలిపారు.. తన అక్క ప్రియుడుతో ఫోన్ మాట్లాడడం ద్వారానే హత్య చేశానని ఒప్పుకోవడంతో నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు...

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న జనగామ జిల్లా ఆర్ టి ఏ (రిజినల్ ట్రాన్స్పోర్ట్ ఆతరిటీ)మెంబర్ చిలివేరు అభిగౌడ్..

జనగామ,జులై 29 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గం నర్మేట్ట మండలం హన్మంతాపూర్ గ్రామములో నూతనంగా నిర్మించిన "శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ" అమ్మవారిని గ్రామ గౌడ సంఘాము సభ్యుల ఆహ్వానం మేరకు వెళ్లి దర్శించుకొని 10,000 వేల రూపాయలు గుడికి చెంద ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని అమ్మ వారి కృప,కటాక్షములతో వర్షాలు సకాలంలో పడి పంటలు బాగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది
అనంతరం గౌడ సంఘాము సభ్యులు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గౌడ్ దూసరి సిద్ది రాజయ్య , గౌడ సంఘాము సభ్యులు వెంకటేష్ గౌడ్,శంకర్ గౌడ్, సిద్దులు గౌడ్, ఉపేందర్ గౌడ్,హరిగోపాల్ గౌడ్, స్వామి గౌడ్, సురేష్ గౌడ్, వేణు గౌడ్, చంద్రమౌళి గౌడ్, రమేష్ గౌడ్, రజినీకాంత్ గౌడ్, కిరణ్ గౌడ్, సతీష్ గౌడ్, పవన్ గౌడ్, రాజు గౌడ్, రాంనర్సయ్య గౌడ్, నరహరి గౌడ్, ఆంజనేయులు గౌడ్, గ్రామ పెద్దలు, యువజన సంఘము సభ్యులు ఉన్నారు

## 60 సంవత్సరాల దాటిన వారికి ఇంటింటికి రేషన్



( దేవీపట్నం మండలం )

కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 60 సంవత్సరాల దాటిన వారికి ఇంటింటికి వెళ్లి రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి శివ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు దేవిపట్నం మండల ఇందుకూరు పంచాయతీ యం. రావిలంక గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ బియ్యం 60 సంవత్సరాలు దాటిన వారికి ఇంటికి తిసుకొని వేళ్ళి ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం... ఆనందంగా ఉంది అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు .. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి శివరామకృష్ణ నీటి సంఘం అధ్యక్షులు గంగరాజు.సెల్సిమేన్ జ్యోతి . వేంకటేశ్వరవు .సూర్యకాంతం మాదీనా బిబి... పాల్గొన్నారు...

## రాజకీయ విలువలను బిఆర్ఎస్ పార్టీ దిగజార్చుతుంది

**షాద్ నగర్ :** బీజేపీ వంకర టింకర సమాధానాలు మానేసి బిసి బిల్లు ప్రవేశపెట్టాలి.పార్టీ మెప్పు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ని వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గు చేటని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ... మంచి సంస్కృతి కి, విలువలకు, పోరాటానికి నిలయమైన తెలంగాణ గడ్డ అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది మీ లాంటి వారి రౌడీ ఇజం చూడటానికి కాదన్నారు. బిఆర్ఎస్ అధికారం కోసం చేసే ఆకృత్యాలు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుం దన్నారు. తెలంగాణ వచ్చింది ఒక్క పార్టీ వల్లనో కాదన్నారు. ఎందరో బలిధానాల ఫలితమే తెలంగాణ అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు చేసే ఆకృత్యలపై న్యాయపరంగా పోరాడతామన్నారు. బిసి కల కోసం 42% రిజర్వేషన్ పట్టుబట్టి ముఖ్యమంత్రి పోరాడుతున్నారు. బిల్లు చెయ్యాల్సిన బీజేపీ పార్టీ వంకరటింకార సమాదానలు చెబుతుందన్నారు. చేతనైతే పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు.

## ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ

**మాజీ మంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్ :** ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై తెలంగాణ భవన్లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన బీసీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూ వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున త్వరలోనే బీసీ ప్రతినిధుల బృందం రాష్ట్రపతిని కలవనుందని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా కులగణన జరిపి, హడావుడిగా అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లును పెట్టిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్లో ఉండగానే ఆర్డినెన్స్ తీసుకొస్తామనడం రాజ్యాంగ విరుద్ధం. 9వ షెడ్యూల్లో చేర్చితేనే చట్టబద్ధత లభిస్తుందని అసెంబ్లీలో తాము స్పష్టం చేసినం. అమలు కాదని తెలిసే కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్య పెడుతుందన్నారు.ఢిల్లీలో ధర్నా చేస్తామనడం కొత్త డ్రామాకు కాంగ్రెస్ కుట్ర. బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాము. మీ చేతుల్లోనే ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీలో 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయరు. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. వివిధ ప్రభుత్వ శాఖలలో కూడా బీసీలను అణచివేస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## ఆగస్టు 2వ తేదీన నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా

**హైదరాబాద్ :** నిరుద్యోగులకు శుభవార్త. ఆగస్టు 2వ తేదీన నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు మెగా జాబ్ మేళా నిర్వాహకులు మన్నన్ ఖాన్ ఇంజినీర్ అధికారికంగా ప్రకటించారు. ఈ మెగా జాబ్ మేళాలో అనేక కంపెనీలో పాల్గొననున్నాయని తెలిపారు. ఫార్మా, హెల్త్, ఐటీ, ఎడ్యుకేషన్, బ్యాంక్ సెక్టార్లతో పాటు వివిధ రంగాలకు చెందిన కంపెనీలు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. వీటిలో కొన్ని కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోం సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా పది, ఆపై తరగతులు ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. మెగా జాబ్ మేళాలో పాల్గొనదలచుకునే వారు మరిన్ని వివరాలకు 8374315052 నెంబర్లో సంప్రదించాలన్నారు.

## ఫామ్ ఆయిల్ పంటతో ఆర్థిక బలం

**మంత్రి తుమ్మల**

**వికారాబాద్ :** పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాన్ టేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడు తూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు. పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ యాస్మీన్ భాష, డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ , జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీనదిలో ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికారులు

**హైదరాబాద్ :** మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించి కిరాయికి ఇస్తున్నారు కబ్జాదారులు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించి అక్రమ వ్యాపారం చేస్తున్నారు ఆక్రమణ దారు తికారంసింగ్. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్.5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్డులు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటున్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బోరు లోనుంచి డ్రైనేజీ వాటర్

**దుండిగల్ :** మల్లంపేట లోని మాదాసు రామచంద్రయ్య కాలనీలో గత కొన్ని రోజుల నుండి ప్రతి ఇంట్లో బోర్ లో నుండి డ్రైనేజ్ వాటర్ రావడంతో కాలనీవాసులు అస్వస్థకు గురి కావడం జరుగుతుంది. చిన్నపిల్లలకు వామిటింగ్స్, విరోచనాలు,కడుపునొప్పి ఆస్పత్రి పాలు అవుతున్న కూడా పలుమార్లు అధికారుల మరియు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోకపోవడంతో కాలనీవాసులు రోడ్ ఎక్కడం జరిగింది.

## ఈనెల 31న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ కు ఆహ్వానం...

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

జమ్మికుంట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి ఆదేశానుసారము ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు 31-7-2025 న "స్పాట్ అడ్మిషన్స్" కు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామనీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిధిలో జమ్మికుంట (బాలురు)లో ఎంపీసీ, బైపీసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు మార్చి 2025లో పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలనీ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 9:00 గంటలకు జమ్మికుంట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలకు వచ్చిమీ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మెరిట్ రిజర్వేషన్ ప్రాతిపతికగా సీట్లు భర్తీ చేయబడునని తెలిపారు.ఈ కింది నిబంధనలకు లోబడి మాత్రమే అడ్మిషన్ ఇవ్వబడుననీ అడ్మిషన్ కోరు విద్యార్థి మార్చి 2025 న పదవ తరగతి ఉత్తీర్ణుడై ఉండాలనీ,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడానికి అర్హులనీ తెలిపారు.అడ్మిషన్ సమయంలో మీసేవా నుండి తీసుకోబడిన కులము, జననధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రము ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు సెట్ల జిరాక్ కాఫీలు అటెస్టడ్ చేసి సమర్పించవలెననీ లేనిచో అడ్మిషన్ ఇవ్వబడదనీ తెలిపారు.అడ్మిషన్ కోరు విద్యార్థి ఆదాయం అర్బన్ విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు, రూరల్ విద్యార్థులు రూ1,50,000 వార్షిక ఆదాయం కలిగియుండవలెననీ ఈసర్టిపికెట్లు 01/01/2025లోపు తీసుకోని ఉండవలెననీ తెలిపారు.

## ప్రభుత్వ వైద్యం పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలి.

పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ

గుండాల ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల కు పెంచాలి.

పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య




**సామాన్యుడి అస్త్రం, గుండాల జులై 29 :-** దేశ పౌరులందరికీ ఉచితంగా వైద్యం అందిస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు నేడు పేద ,మధ్య తరగతి ప్రజలకు వైద్యం అందించడంలో విఫలమవుతున్నారన పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. అనేక ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా, సరిపడా మందులు సరఫరా చేయకుండా, అసౌకర్యాలకు నీలయంగా ప్రభుత్వ ఆసుపత్రులను మార్చుతున్నారని వారన్నారు. పి.వో. డబ్ల్యూ.పివైఎల్, పిడిఎస్యు ప్రతినిధి బృందం మంగళవారం గుండాల ప్రభుత్వ ఆసుపత్రినీ సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య లు మాట్లాడుతూ గుండాల ప్రభుత్వ ఆసుపత్రిను 30 పడకలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. గుండాల ఆసుపత్రిలో కరెంట్ సౌకర్యం సరిగా లేదని, వాటర్ ట్యాంక్ లీకేజీ కావడంతో నీటి కొరత ఉందని, హాస్పటల్ బిల్డింగ్ కు కిటికీలు, తలుపులు దెబ్బతిని అసౌకర్యంగా ఉందని వారన్నారు. ఈ పిహెచ్సికు 60 గ్రామాల నుండి రోగులు వైద్యం చేయించుకోవడానికి వస్తుంటారని వారికి ఆసుపత్రి సరిపోవటం లేదని దీనిని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని వారన్నారు. అలాగే గుండాల హాస్పిటల్ నందు ప్రతినెల 15 నుంచి 20 ప్రసవాలు జరుగుతున్న గైనకాలజిస్ట్ మహిళా డాక్టర్ లేకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ సమస్యలపై జిల్లా వైద్యాధికారిని కలిసి రిప్రజెంట్ చేస్తామని వారన్నారు. రీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాలను పర్యవేక్షించాలని , సీజనల్ గా వచ్చే వ్యాధులను నివారించే చర్యలు చేపట్టాలనివారుఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు వై సావిత్రి, జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోతు నరేందర్, పి వై ఎల్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, గుండాల మండల అధ్యక్షులు వూకె శ్రావణ్, పి ఓ డబ్ల్యు- పి వై ఎల్ మండల నాయకులు ఈసం విజయ, వి.అరుణ, ఈసం ప్రభాకర్ కుంజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలో శిధిలావస్థలో ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి

**సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్**

జనగామ,జులై 29 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక



జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు రైల్వే లైన్ క్రాస్ చేయడం కోసం ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులు నోచుకోక శిథిలమైపోతున్నదని అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం దారుణం అని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు ఈరోజు వారిద్దరూ బ్రిడ్జి మధ్యలోని రైల్వే ట్రాక్ ఇరువైపులా మెట్ల దారిని పరిశీలించి అక్కడి దారుణ పరిస్థితిని వివరిస్తూ వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం జనగామ పట్టణంలో మధ్యన ఉన్న రైల్వే లైన్ వల్ల వాహనదారులకు ప్రయాణికులకు రాకపోకలకు రైలు గేటు పడ్డప్పుడు ఇబ్బందులు కావడం అలాగే ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఘటనలు అనేకం ఉండటం వల్ల ఆనాటి ప్రభుత్వం నెహ్రూ పార్క్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ముందు చూపుతో బ్రిడ్జి నిర్మాణం చేసిందని తెలిపారు.నాటు నుండి నేటి వరకు 40 సంవత్సరాలు గడిచిన బ్రిడ్జికి కనీస మరమ్మత్తులు కూడా ఇప్పటివరకు చేయలేదని దీని ఫలితంగా ఎక్కడికక్కడ పెచ్చులూడి పడుతున్నాయి పగుళ్లు కూడా పట్టిందని అన్నారు ముఖ్యంగా బ్రిడ్జి మధ్యలో రైల్వే లైన్ కు ఇరువైపులా మెట్ల దారి ఏదైతే ఉందో దాని చుట్టూ ఉండే రైలింగ్ కూలిపోయింది కనీసం ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎప్పుడు పెచ్చులు ఊడి క్రింద నడిచే ప్రజల పైన వాహనదారుల పైన పడే ప్రమాదం ఉందని తెలిపారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులను బ్రిడ్జి తనిఖీ నిర్వహించి మరమ్మత్తులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ని కోరుతున్నామని తెలిపారు.లేకుంటే ఈ విషయం ప్రజలలో చర్చ జరిపి ప్రజల్ని సమీకరించి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నయకులు మంగ మల్లేశం రమేష్ బూడిది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# యూరియా కోసం రైతుల అవస్తలు

**రైతులకు యూరియా సరఫరా చేయడం లో కాంగ్రెస్ విఫలం**

**యూరియా కోసం గంటల తరబడి లైన్ లో ఉన్న దొరకని యూరియా**

**కాంగ్రెస్ అంటేనే రైతుకు కష్టాలు**



గజ్వేల్ పట్టణంలోని తూప్రాన్ రోడ్డులో ఉన్న తెలంగాణ ఆగ్రోస్ రైతు కేంద్రాన్ని బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి వంటేరు ప్రతాప్ రెడ్డీ పరిశీలించారు రైతులు తమ బాధలను వంటేరు ప్రతాప్ రెడ్డి కి తెలుపుతూ తమకు యూరియా దొరకడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇవ్వడంలేదని వంటేరు ప్రతాపరెడ్డి వద్ద తమ సమస్యలను తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు అబద్దాల పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతుల పట్ల శాపం గా మారిందన్నారు రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు యూరియా కోసం రైతులు తమ పొలం పనులను వదులుకొని భార్యా పిల్లలతో ఫర్టిలైజర్ షాపుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన యూరియా దొరకక గంటల తరబడి రోజుల తరబడి వేచి చూడాల్సిన దుస్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం చాలా దుర్మార్గం అని తెలిపారు రైతులకు యూరియా దొరకక పండుగ , పబ్బము లేకుండా యూరియా కోసం ఎక్కడ చూసినా ఏ సెంటర్లో చూసిన యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారని తెలిపారు రైతు దేశానికి వెన్నెముక రైతు లేనిదే రాజ్యం లేదు అంటారు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు మాత్రం పంటలు పండించాలంటే అరిగోస పడుతున్నారని తెలిపారు సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే గొప్పలు చెప్పుకునే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పట్ల కేవలం మాటలకే పరిమితమైందని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్న, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి యూరియాను అందించడంలో యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ తెలంగాణ రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మరి యూరియాను ఎక్కడ సరఫరా చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధాలాడుతూ రైతన్నలను మోసం చేస్తూ దొంగ మాటలను చెప్తూ కాంగ్రెస్ బిజెపి నాయకులు రాజకీయ లబ్ధి పొందుతూ రైతులను ఇబ్బందులకు ఉరి చేస్తున్నారని రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వం మేము యూరియా ఇస్తున్నామని చెప్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడం లేదని ఇందులో దొంగలు ఎవరని కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ప్రశ్నించారు వ్యవసాయ శాఖ మంత్రి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఎకరానికి రెండు యూరియా బస్తాలు ఇవ్వాల్సిన చోట ఒకే యూరియా బస్తా ఇవ్వడం లేదని అవి కూడా సకాలంలో ఇవ్వడంలేదని అన్నారు ఇంకో 5 రోజులలో యూరియా అందకపోతే పంటలు నాశనం అయ్యే ప్రమాదం ఉందన్నారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు కావలసినంత యూరియా సకాలంలో అందేదని గుర్తు చేశారు గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు ఏ సీజన్లో కూడా అసౌకర్యానికి ఇబ్బందులకు గురి కాలేదని తెలిపారు, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనలో రైతన్నలు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంతో గెలిచిన 16 మంది బిజెపి కాంగ్రెస్ ఎంపీలు యూరియా ఒక్క యూరియా బస్తా తెప్పించే పరిస్థితి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కాంగ్రెస్ ప్రజా పాలన మార్పు స్పష్టంగా ఉంది యూరియా దొరకడమే కష్టంగా ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ రేవంత్ రెడ్డి అసమర్థ విధానాల వలన రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి తీసే విధంగా ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు వచ్చిరాని కరెంటు వలన అంది అందని ఎరువులు విత్తనాల వలన గజ్వేల్ నియోజకవర్గం లో రోజు పది ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని నెలకు 300 ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని వందల మోటార్లు నియోజకవర్గ వ్యాప్తంగా కాలిపోయి రిపేర్ షాప్ లలో ఉన్నాయని ఒక్క మోటారుకు 5000 వరకు రైతులు ఖర్చు పెడుతున్నారని ఇదేనా ప్రజా పాలన అంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు రైతులకు అంది అందనీ పెట్టుబడి సహాయం వలన రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని రైతులకు సకాలంలో అంది అందని విత్తనాలు యూరియా వలన రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ రైతులు ఆగమవుతున్నారని దివాలా తీస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాధను శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి , కౌన్సిలర్ గుంటూకు రాజు, మరికంటి కనకయ్య, మల్లేశం, శ్రీధర్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగరావు, భూపాల్ రెడ్డి,పాల రమేష్ గౌడ్, హనుమంత్ రెడ్డి, అహ్మద్, స్వామి చారి. పాల్గొన్నారు

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

**తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని విద్యార్థులు చదువుకోవాలి**

**విద్యార్థికి కృషి, పట్టుదల, ముందుచూపి చాలా ముఖ్యం**

**అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరము మరియు చట్ట ప్రకారం నేరం**



మైనార్టీ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రజ్ఞాపూర్ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ మరియు తదితర అంశాల గురించి మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ , గజ్వేల్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి, మరియు అధ్యాపకులు, గజ్వేల్ ఎఎస్ఐ ఉమర్, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ మహేష్, దివ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**నిర్మాణ పున ప్రారంభం కాంగ్రెస్ పార్టీ ధర్నా ఫలితమే**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం శ్రీకాంత్**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం స్టేట్ హైవే రోడ్డు పై ఉప్పల్ లో నిర్మాణం జరుగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ,మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు తడక శ్రీకాంత్ ,మాట్ల రమేష్ మరియు కాంగ్రెస్ బృందం సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించనైనది. గత ఆరు సంవత్సరాల క్రితం మొదలైన ఆర్ఓబి నిర్మాణ పనులు నత్త నడకతో ముందుకు కదలక రైల్వే గేట్ వద్ద గంటల తరబడి ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దానిపై, కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ ఆర్ఓబి అసంపూర్తి నిర్మాణం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి ,మారపల్లి మహేష్ ,వాసాల శ్రీనివాస్, మొండెదల నాగరాజు కాంగ్రెస్ నాయకులు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని నిలదీసిన క్రమంలో, వారు కళ్ళు తెరిచి ఆర్ఓబి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇట్టి ఆర్ఓబి నిర్మాణ పనులు మొత్తం ఒక నెలరోజుల లోపు పూర్తి అవుతాయని రైల్వే శాఖ అధికారులు నిర్మాణ కాంట్రాక్టర్ చెప్పడం జరిగింది. ఈ ఆర్ఓబి నిర్మాణ కదలిక అనేది సంపూర్ణంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమ ఫలితమేనని తెలుపుచున్నాము. పత్రిక ప్రకటనలో వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, ఆకినపల్లి బిక్షపతి నిగ్గుల లింగయ్య, విష్ణు దాసు వంశీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య , ఓబీసీ నాయకులు బాలపురి కనకరత్నం కొండా రమేష్ పోతనవేన రాజ్ కుమార్ ఇస్తారి, పాక చంద్రమౌళి, మిట్టపల్లి కుమార్, పూదరి రమేష్ ఏంబాడీ తేజ తదితరులు పాల్గొన్నారు.





## నాగుల పంచమి ప్రత్యేక పూజలు.



**జనగామ,జులై 29 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక**

నాగుల పంచమి సందర్భంగా, జనగామ జిల్లా కేంద్రంలోని, శ్రీ పోచమ్మ దేవాలయంలో, జంటనాగులకి పాలతో అభిషేక కార్యక్రమాలు అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు. అనంతరం శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి కి పూలు ,పండ్లు, బెల్లం అన్నం సమర్పించి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. పోచమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులు, కృష్ణ, నిడిగొండ కృష్ణ, ముత్యాలు, కేశవులు, వెంకటేష్,భక్తులు శ్రీకాంత్, అశోక్, నవీన్ పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో మంగళవారం నాగుల పంచమి సందర్భంగా గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున భక్తులు ఉదయం నుంచి భక్తులు తరలివచ్చి పుట్టలో పాలు పోసి నాగదేవతను పూజించిన మహిళలు పండ్లు , పువ్వులు పసుపు కుంకుమ వేసి మంగళ హారతితలు ఇచ్చి నైవేద్యం సమర్పించి నాగదేవత మొక్కులు చెల్లించుకుంటున్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ నాగ దేవతకు పూజలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల విశ్వాసం అని అన్నారు నాగుల పంచమి సందర్భంగా ఆ నాగదేవత ఆశీస్సులు అందరిపై ప్రసరించాలని, వారి కృపతో అష్టైశ్వర్యాలు సిద్ధించాలని కోరుకుంటూ చెరువులు వాగులు కుంటలు నీటితోనుండి పంటలు బాగా పండాలని భక్తులు కోరారు

## నాగుల పంచమి చిత్రం వేసిన రామకోటి రామరాజు

**అవాలతో శివలింగం, నాగదేవతల అపురూప చిత్రాలు**

**పండుగ పర్వదినాలలో ప్రత్యేక చిత్రాలను ఆవిష్కరిస్తున్న రామకోటి సంస్థ**



హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతన ఆలోచనతో శివ లింగం, నాగ దేవత చిత్రాలను అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రాన్ని రూపొందించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త. సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతు భక్తిశ్రద్ధలతో మహిళలు ఉదయమే గుడికి వెళ్లి నాగదేవతకు పాలు పోసి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. శ్రావణమాసం ఆధ్యాత్మికతకు నిలయం అన్నారు. శ్రావణమాసం అంతా కూడా భగవన్నామ స్మరణలో గడపాలన్నారు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు

**జమ్మికుంట పట్టాన సీఐ రామకృష్ణ**

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి**

**హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం పోలీస్ స్టేషన్ లో తేదీ 29/07/2025 ఫిర్యాదుదారుడు ముస్తాఫ్ తండ్రి : మెహబూబా అలీ, వయసు 35 సంవత్సరాలు గ్రామం : శ్రీరాములపల్లి ఇల్లంతకుంట, ప్రస్తుతం జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి లో నివాసం వుంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు ఇతనికి ఒక కొడుకు ఆరు సంవత్సరాలు ,ఒక పాప ఒకటిన్నర సంవత్సరం కలరు. తేదీ 27/07/2025 రోజు రాత్రి 10 గంటలకు తాను కిరాయి ఉంటున్న ఇంట్లో తిని పడుకోగా తెల్లవారుజామున అనగా తేదీ 28/07/2025 రోజున లేచి చూసేసరికి తన భార్య అయినా ఎండి అస్మా, వయస్సు 29 సంవత్సరాలు కనబడటం లేదు అని ఫిర్యాదుదారుడు జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు దరఖాస్తు ఇవ్వగా పట్టాన సీఐ రామకృష్ణ కేసు నమోదు చేయడం జరిగింది.

# లబ్ధిదారులకు చెక్కులు చెక్కుల పంపిణీ....

**కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్**
**ప్రజల ఆరోగ్యం పట్ల అంకిత భావం**
**సామాన్య ప్రజలకు అండగా రేవంత్ సర్కార్**

సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం శ్రీకాంత్



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలానికి సంబంధించిన చెక్కులను. హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా కమలాపూర్ మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు %=೦% 10,74,500/- విలువ కలిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయనైనది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకున్నా ప్రజల ఆరోగ్యం పట్ల అంకితభావంతో దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా సంబంధించిన ఇంచార్జ్ మంత్రులకు రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపినారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మరియు మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గజ్వేల్ లో... యూరియా కొరత లేదు

**ప్రస్తుతం 50 టన్నుల యూరియా స్టాక్ లో ఉన్నది**
**డీలర్లు రైతులు, అధికారులకు సహకరించాలి**
**యూరియా కృత్రిమ కొరతను ఎంత మాత్రం సహించం**
**గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**



గజ్వేల్ పరిధిలో ఎలాంటి యూరియా కొరత లేదని, కొందరు పనిగట్టుకొని చేస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పంట రుణమాఫీ, రైతు భరోసా, పండించిన పంటలు, ధాన్యం కొనుగోలు తదితర చేపడుతూ రైతులను ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఖరీఫ్ సాగును దృష్టిలో పెట్టుకొని సాగుకు సరిపడా ఎరువులను సిద్ధం చేయగా, ప్రతిరోజు 50 టన్నుల యూరియాను రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అయితే కొందరు డీలర్లు సహకరించడం లేదని తమ దృష్టికి వస్తుందని చెప్పారు. అన్నదాత కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులకు సహకరించి ఎరువుల పంపిణీకి అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, బ్లాక్ మార్కెట్ కు తరలించినా, కాలం చెల్లిన మందులు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిబంధనల ప్రకారం స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయకపోయినా, రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా ఊరుకోమని అన్నారు. రైతులు సైతం తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తేవాలని కోరారు. అన్నదాతలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంలో తమ వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని తెలిపారు. అయితే కొందరు పనిగట్టుకొని యూరియా పంపిణీపై రాజకీయ%శీ% చేయడం సిగ్గుచేటని నిలదీశారు. రైతుల పై మీకు నిజమైన గౌరవం ఉంటె తక్షణమే స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి కృషి చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రవల్లి ఫాంహౌజ్ వద్దకు తామే వెళ్తామని అన్నారు. ఆ పనికిరాని నాయకుడు యూరియా ఎరువుల పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వం అ జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు చిల్లర రాజకీయాలు మానుకోకపోతే రైతులు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నం ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న యూరియా పంపిణీ ప్రక్రియ బాగుందని, దీనిని జీర్ణించుకోలేని కొందరు వ్యాపారులు పన్నుతున్న కుట్రలను బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏడిఏ బాబు నాయక్, ప్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్, మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ, ఏ ఒ నాగరాజ్ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, వహీద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నాటరాజన్ తో సమావేశం ఐన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలు....

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



పార్టీ సంస్థాగత, ఎన్నికల మరియు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల భర్తీపై హైదరాబాద్ లో పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యతన, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరిగింది.



ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,ఎమ్మెల్యేలు, రాజ్ ఠాకూర్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జిలు నిర్మించాలని చేస్తున్న రిలే నిరాహారదీక్షలు

జనగామ,జులై 29 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర గానుగుపహాడ్, చిటకోడూరు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలి అని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కు చేరుకున్నాయి ఈ రోజు దీక్ష ను జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మరియు తుంగ కౌశిక్ ప్రారంభించారు.దీక్షలకు మాజీ ఎంపీపీ మేకల కలింగరాజు సంఘీభావం తెలిపారు నిరాహారదీక్షల లో మాట్లాడిన సాధన సమితి అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి యాసారపు కరుణాకర్, ఇరుగు సిద్దులు రెండు సంవత్సరాల నుండి కూలిపోయిన గానుగుపహాడ్ చిటకోడూర్ వంతెన ల దగ్గర ప్రజలు,వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తాత్కాలికంగా వేసిన రోడ్డు లు వర్షాలకు కొట్టుకుపోతున్నాయి అని గత ఆరు నెలల నుండి కలెక్టర్, ఎంఎల్ఎ,ఎంపీ,మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చినా కానీ గానుగుపహాడ్ వద్ద అసంపూర్తి గా ఉన్న వంతెన మరియు వర్షాలకు కూలిపోయి చిటకోడూరు వంతెన పనులు ప్రారంభం కాలేదు అని ఎన్ని ప్రమాదాలు జరిగినా అధికారులకు,ఎంఎల్ఏ,నాయకులకు పట్టించుకోకపోవడం తో రాజకీయ పార్టీలకు అతీతంగా దీక్ష లు చేస్తున్నమని అన్నారు. గత 20 రోజుల క్రితం




గానుగుపహాడ్ వంతెన వద్ద కార్ వంతెన లో పడిపోయి నలుగురు ప్రాణాలతో బయట పడినా పట్టించుకోని కలెక్టర్ జనగామ లో నీ బతుకమ్మ కుంట కు కోటి యాభై లక్షల రూపాయలతో సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు అని అన్నాడు.గానుగుపహాడ్ వంతెన పనులు చేసిన కాంట్రాక్టర్ కు కోటి రూపాయల నిధులు విడుదల చేస్తారా లేక అగ్రిమెంట్ ప్రకారం తొమ్మిది నెలలలో పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెడుతారా అని డిమాండ్ చేశారు.రిలే నిరాహారదీక్షకు ప్రారంభించి సంఘీభావం తెలిపిన మంగళంపల్లి రాజు మరియు కళింగరాజు గార్లు మాట్లాడుతూ జనగామ జిల్లా లో ఏ పని అయినా పోరాటాలు చేయనిది కావడం లేదు అని అది జనగామ కు మెడికల్ కాలేజీ అయినా,జనగామ ఆసుపత్రి లో సీటీ స్కాన్ అయినా,జనగామ జిల్లా సాధన అయినా, తెలంగాణ ఉద్యమం అయినా ఏదైనా పోరాటాలతోని సాధ్యం అయినాయి అని గానుగుపహాడ్ చీటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించే వరకు బ్రిడ్జి సాధన సమితి కి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము అని అన్నారు.దీక్ష లో కొమ్ము రాజు,గండి నాగరాజు,మబ్బు కరుణాకర్,సంపత్ యాదవ్,నల్ల రాహుల్,పొన్నగంటి చిరంజీవి,గానుగుపహాడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, దడిగే సందీప్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితం హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం

**విద్యార్థులకు లాప్ టాప్ లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, 5 లక్షల విద్యా భరోసా కార్డు లు ఎప్పుడిస్తారు?**
**ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించాలి.**
**ప్రైవేట్ విద్యా సంస్థలకు చట్టాలు, ప్రభుత్వ జీవో లు వర్తించవా.**
**ఫీజు రియంబర్స్మెంట్ మరియు గురుకులాల అద్దె బకాయిలు తక్షణమే చెల్లించాలి.**
**ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలుగూరి సూర్య కిరణ్.**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల పేరిట లక్షల రూపాయలు దోచుకుంటుంటే ప్రభుత్వం మరియు ప్రభుత్వం యంత్రాంగం నిద్రమత్తులో ఉందని మండిపడ్డారు .ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యా సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో



అనేక కళాశాలలో ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల హామీలు ఇచ్చిన ఐదు లక్షల విద్యా భరోసా కార్డు మరియు ఎలక్ట్రిక్ స్కూటర్లు లాప్ టాప్ లు ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు గురుకులాల అద్దె బకాయిలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు చూస్తుంటే చాలా బాధగా ఉందని హుజురాబాద్ పట్టణంలో ఉన్న గురుకులాల్లో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే గురుకులాలలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండలానికి ఒక ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ నిర్మిస్తాం అని ఇచ్చిన హామీ ప్రకారం ఒక్క స్కూలు కూడా నిర్మించలేదని ప్రజా ప్రభుత్వం అని చెప్పి పబ్బం గడుపుకుంటుంది తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తక్షణమే విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు రోహిత్ నవీన్ సందీప్ రాజు రాజశేఖర్ అనిల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీడు దర్జా దొంగ..!

**ఆమ్లెట్ వేసుకొని మరి..**
**ఏమి దొరకక పోయే సరికి డిఫరెంట్ స్టైల్ లో బట్టలు కాల్చేశాడు..**


సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:

దొంగలు రకరకాలుగా ఉంటారు బందిపోట్లు గజదొంగలు డాకులు చెడ్డి దొంగలు బనియన్ దొంగలు ముసుగు దొంగలు అని సమాజంలో అమాయకులను పేదలను ఉన్నోళ్లను లేనోళ్లను అందరిని దోచుకుంటారు. కానీ ఒక్కొక్కడి దొంగతనానికి ఒక్క లెక్క ఉంటది..అన్నట్టు డిఫరెంట్ స్టైల్స్ లో స్పందిస్తూ ఉంటారు.

దర్జాగా ఇంట్లోకి వచ్చి గుడ్లు కనిపించేసరికి ఆమ్లెట్ వేసుకొని మరి ఆరగించాడు ఓ దర్జా దొంగ. చివరాఖరికి తన దొంగతనానికి ఇంట్లో వాళ్ళు ఏమీ పెట్టలేదు అన్నట్టు మండిందో ఏమో ఇంట్లో ఉన్న దుస్తులని కాల్చేశాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన వివరాలలోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో బోడంపాటి తిరుపతి గౌడ్ ఇంట్లో పై పోర్షన్ లో అద్దెకు ఉండే ఆంజనేయులు అనే ఓ పాత్రికేయుడు కుటుంబం ఇంటికి గత మూడు రోజులుగా తాళం వేసి ఉండగా,



ఇది గమనించిన దుండగుడు పక్క ఇంటి పై నుండి తిరుపతి గౌడ్ ఇంటి పై పోర్షన్ లోకి చేరుకొని తాళం పగలగొట్టి దొంగతనానికి యత్నించాడు. ఇంట్లోకి దూరిన దొంగ నింపాదిగా ఆమ్లెట్ వేసుకుని తిని, ఇంట్లో ఉన్న బట్టలన్నీ ఒక దెగ్గర వేసి నిప్పంటించాడు.



ఇంటి ముందు కెమెరాలు గమనించిన దుండగుడు వెనకవైపు నుండి మరో ఇంటి పైకి ఎక్కి ఈ ఇంట్లోని పై అంతస్తులోకి చేరుకున్నట్లు తెలుస్తుంది..ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. షాద్ నగర్ పట్టణంలో తరచూ జరుగుతున్న దొంగతనాల వ్యవహారంలో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని కోరుకుంటున్నారు..

## జర్నలిస్టు కారుపై దాడి వెనుక కుట్ర కోణమా?

**ఖాజా పాషా తార్ వాహన ధ్వంసం కేసు దర్యాప్తు ఎందుకు నత్తనడక..?**

**బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు మహమ్మద్ బాబ ఘోరీ..**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్



షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా (కేపీ ) థార్ వాహనం ఈనెల 14న గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది. అయితే నేటికీ నిందితులను గుర్తించకపోవడం కేసు దర్యాప్తులో పురోగతి లేకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఫరూఖ్ నగర్ మండల బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు మహమ్మద్ బాబ ఘోరీ అన్నారు. వారు మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక వనరులు ఉన్నప్పటికీ, ఘటనపై ఇప్పటికీ అధికారులు స్పష్టత రాకపోవడం వింతగా మారింది. ఇప్పటివరకు కేసుపై ఎలాంటి అప్డేట్ ఇవ్వకపోవడమే ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని,దాడి వెనుక ఏ కుట్ర కోణం దాగుందో వెలుగులోకి తీసుకురావాలి, దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ ఘటనను నిర్లక్ష్యంగా చేయవద్దని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమగ్ర దర్యాప్తుకు మార్గం వేయాలని కోరారు..

## నాగుల పంచమి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో మహిళలు పాలు పోసి నాగులకు ప్రత్యేక పూజలు**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :



నాగుల పంచమి పురస్కరించుకొని షాద్ నగర్ శ్రీనగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని నాగుల విగ్రహాలకు పాలు పోసి పూజలు చేశారు. మొదటగా దేవాలయ అర్చకులు రాధాకృష్ణ రావు హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగులకు పాలు పోసి, పూలతో అలంకరించి పూర్ణ ఆరాధనలు చేశారు. “మమ్ము చల్లగా చూసి మా కోర్కెలు తీర్చమ్మ” అంటూ భక్తులు నామస్మరణతో వేడుకుంటూ తమ అభీష్టాలను మనసులో ఉంచుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు స్థానిక మాజీ కౌన్సిలర్ శ్రీమతి ప్రేమలత యుగంధర్ ముందస్తు ఏర్పాట్లను భక్తులతో కలిసి సమర్థవంతంగా నిర్వహించారు. వారికి భక్తులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు..

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం**

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కల పంపిణి లో పాల్గొన్న కౌశిక్ రెడ్డి దంపతులు**

సామాన్యుడి అస్త్రం కమలాపూర్ మండలం శ్రీకాంత్.






కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఇల్లంతకుంట 34 కళ్యాణ లక్ష్మి చెక్కులు హుజురాబాద్ టౌన్ 19 చెక్కులు సుమారు 53 లక్షల 6వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు అలాగే కమలాపూర్ కి 12 లక్షల విలువగల 49 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులతోపాటు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సంతన నాగశివ సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ప్రత్యేక పూజలు

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం




ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో శ్రీ సంతాన నాగశివ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. సర్ప దోషం ఉన్నవారు ఈరోజు నాగదేవతల పూజ చేస్తే సకల దోషాలు తొలగిపోతాయని ప్రశస్థి ఆలయ ప్రత్యేకతలు పెళ్లి కాని వారికి పెళ్లిళ్లు సంతానం లేని వారికి సంతానం జరుగుతుందని భక్తుల నమ్మకం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులు క్యూ లైన్లో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎరబాటి కృష్ణ. ప్రధాన కార్యదర్శి మట్టికె రమేష్. అర్చకులు కురవి మురళి శర్మ. ఆలయ పూజారి లింగంపల్లి రాజేశ్వరరావు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే , ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ..**

**మా దృష్టి అభివృద్ధి మీద,కౌశిక్ రెడ్డి దృష్టి చిల్లర రాజకీయాల మీద.**

**ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులే,ఆధారాలతో సహా రుజువైంది.**

**ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ను ఆడుకున్నాడు,ఇప్పుడెంత?**

**కేసీఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికే కౌశిక్ రెడ్డి చిల్లర నాటకాలు.**

**ఏళ్లుగా పరిష్కారం కానీ పనులకు మోక్షం కల్పిస్తున్నాం.**

**త్వరలో హుజూరాబాద్ కు ఇంటిగ్రేటెడ్ పాఠశాల.**

**సినిమా హీరోల కంటే సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి రీల్సే ఎక్కువ.**



కేసీఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికే కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని,అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర రాజకీయాల మీద దృష్టి పెడితే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్డిఎఫ్ ఫండ్ కింద పది కోట్ల రూపాయలు మంజూరు చేస్తే అభివృద్ధి చేస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,గడిచిన 18 నెలల్లో నియోజకవర్గంలోని ఐదు పాఠశాలలకు కోటి 13 లక్షల నిధులు వెచ్చించామని,నీటి సమస్యకు కోటి రూపాయలు వెచ్చించామని అన్నారు.ఉప ఎన్నికల సమయంలో అడ్డగోలుగా ప్రొసీడింగులు ఇచ్చి తరువాత రెండేళ్లు విప్ గా,ఎమ్మెల్సీగా ఉండి కౌశిక్ రెడ్డి ఏం చేయలేక ఇప్పుడు ఆది కావాలి ఇది కావాలి అనడం విడ్డూరంగా ఉందని,నియోజకవర్గంలో కుల సంఘాలు,మహిళా భవనాలతో పాటు,ఆంజనేయస్వామి దేవాలయ ప్రహరీ,20 లక్షలతో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు పనులు త్వరలో చేపడుతున్నామని అన్నారు.గతంలో ఇక్కడి నుండి నాయకత్వం వహించి ఉన్నత పదవులు అనుభవించిన వారు ఈ ప్రాంతంలో ఎప్పటినుండో పెండింగ్ లో ఉన్న పనులకు శ్రద్ధ చూపలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మోక్షం కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన ఎంజెపి పాఠశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని,ఆయా మండలాలలో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు.డైట్,కాస్మటిక్ చార్జీలను పెంచామని,పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ 18 నెలలలో చేసి చూపించిందని,రేషన్ కార్డులు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యంలాంటివి తీసుకొచ్చిందని అన్నారు.

**ఆరు గ్యారంటీలను ప్రతీ ఇంటికి చేరవేరుస్తున్నాం.ప్రణవ్**

ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందనీ,కళ్ళు ఉండి కూడా చూడలేని స్థితిలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత బస్సు ద్వారా కోటి 30 లక్షల టిక్కెట్లు మహిళలకు ఇవ్వగా 52 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కూడా చేశామని,తొమ్మిది రోజులలో 9000 కోట్లు రైతు భరోసా ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీది అని,రైతులకు బోనస్ పూర్తిస్థాయిలో అందజేశామని ఈ సంవత్సరం కూడా అదే తరహాలో ఇస్తామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులకు నెలకు 5,6 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని,అయినా భారం అనుకోకుండా పనులు చేస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు 4వేల రూపాయలు ఆదా అవుతోందని అన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులే.ఫస్ట్ లుక్ కే ఉలిక్కిపడితే టీజర్ కి కౌశిక్ రెడ్డి పరిస్థితి ఏంటో**

ముఖ్యమంత్రి ప్రైవేట్ హ్యాకర్లతో ఫోన్లు హ్యాకింగ్ చేయించామనడం సిగ్గుచేటని ప్రణవ్ మండిపడ్డారు.నిరాధార ఆరోపణలు చేసి అల్ప సంతోషం పొందే కౌశిక్ రెడ్డికి,ముఖ్యమంత్రి పై ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే బహిరంగంగానే గుణపాఠం చెప్తామని,ఫోన్ హ్యాకింగ్ దేశంలోనే మొట్టమొదటగా మొదలుపెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని ఆది ఆధారాలతో సహా రుజువైందని గుర్తుచేశారు.కౌశిక్ రెడ్డి తన పెద్ద బాస్ చిన్న బాస్ ల మెప్పు పొందడానికి ఇదంతా చేస్తున్నాడని,ముఖ్యమంత్రిని తిట్టే స్థాయి కాదని,వెంట్రుకతో సమానమని,బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రేవంత్ రెడ్డిని ఏం చేయలేకపోయారని,రేవంత్ రెడ్డి దమ్మేంటో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే చూపించారని,అంతగా తెలుసుకోవాలి అనుకుంటే కేసిఆర్,కేటీఆర్ అడిగితే చెప్తారని అన్నారు.రేవంత్ రెడ్డి వల్ల ఒకరు ఫామ్ హౌజ్ కు పరిమితం కాగా మరొకరు దేశాలు తిరుగుతున్నారని,మొన్న ఎన్ఎస్యూఐ విద్యార్థులు చూపించింది ఫస్ట్ లుక్ మాత్రమేనని ఇంకా టీజర్,ట్రైలర్,సినిమా బాకీ ఉందని అన్నారు.కౌశిక్ రెడ్డి రీల్స్ లో మాత్రమే ఉంటారని రియాల్టీలోకి ఉండరని అన్నారు.

**బీజేపీ,బీఆర్ఎస్ ములాఖాత్**

బిజెపి ఎంపీ సిఎం రమేష్ బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తారని చెప్పడంతో కేటీఆర్ ఉలిక్కిపడుతున్నారనీ,అసలు బీజేపీ ఎంపీ ఇంటికి కేటీఆర్ ఎందుకు వెళ్ళాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ స్వంత లాభం కోసం పార్టీ విలీనానికి వెనకాడని కేటీఆర్ రాష్ట్ర ప్రయోజనాలను ఏం కాపాడుతారని ప్రశ్నించారు.తెలంగాణ ఇచ్చిన,తెచ్చిన కాంగ్రెస్ పార్టీనే తెలంగాణ ను సర్వతాముఖోభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.

# పెన్షన్ దారులను ఇబ్బంది పెడితే పుట్టగతులుండవ్..!

**వికలాంగుల జీవితాలతో చెలగాటమా? వారి ఉసురు ఊరికే పోదు..!**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో పెంచే పెన్షన్ ఊసే లేదు, కొత్త పెన్షన్లకు దిక్కే లేదు..!**

**మూడు నెలల పెన్షన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి..**

**ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఒకటో తారీకు 4 వేల పెన్షన్ ఇస్తుంది..**

**బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే తెలంగాణకు శ్రీరామరక్ష..**

**- బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి..**




సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :

తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజాపాలనలో ప్రజల బాధలు అన్నీ ఇన్ని కావని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఈరోజు శ్రీరంగాపూర్ గ్రామంలో వృద్ధులు, వితంతువులతో కలిసి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పెన్షన్లను చేయూతగా మార్చి వృద్ధులు, వితంతువులకు 2000 2000 రూపాయలుగా ఉన్న పెన్షన్ ?4000 చేస్తామని, వికలాంగులకు ఇస్తున్న 4000 రూపాయలు 6000 రూపాయలు చేస్తామని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని అటకెక్కించిందని అన్నారు. అది పోగా నెల నెల ఇవ్వాల్సిన పెన్షన్ డబ్బులు మూడు నెలలుగా ఇవ్వకుండా పెన్షన్ డబ్బులపై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. అర్హులకు కొత్త పెన్షన్లు ఇవ్వకుండా, ఉన్న పెన్షన్ దారులకు డబ్బులు సకాలంలో ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పెన్షన్ దారుల ఉసురు ఊరికే పోదని అన్నారు. పెన్షన్ దారులు అనుకుంటే ఏ ప్రభుత్వమైనా దిగిపోక తప్పదని అన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి అసరా పెన్షన్ దారుల తడాఖా చూపించాలని సూచించారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తారీకు నాడు పెన్షన్ దారుడి ఇంటికే వెళ్లి వృద్ధులు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 ఇవ్వడం బిజెపి భాగస్వామ్య ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. తెలంగాణలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు వస్తే తప్ప అన్ని సమస్యలకు పరిష్కారం దొరకదని, డబుల్ ఇంజన్ సర్కారే తెలంగాణకు శ్రీరామరక్ష అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి స్థానిక చట్టసభలకు పంపాలని పెన్షన్ దారులను అభ్యర్థించారు.

## ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా చేసుకోవాలి

**డాక్టర్ సుధా రాజేంద్ర , అడిషనల్ డి ఎం హెచ్ ఓ కరీంనగర్ .**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :




జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది,అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది ఈ శిబిరాన్ని డాక్టర్ సుధా రాజేంద్ర అడిషనల్ డి ఎం హెచ్ ఓ కరీంనగర్ సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ బిందు,మోహన్ రెడ్డి హెల్త్ హెడ్యుకేటర్, సూపర్వైజర్స్ అరుణ,దేవేందర్ రెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం వాణి మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం..

ఆచూకీ తెలిస్తే షాద్ నగర్ పోలీసులని సంప్రదించండి..

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లింగారెడ్డి గూడెం గ్రామం ఐడియల్ స్కూల్ సమీపంలో గుర్తు తెలియని మహిళా శవం లభ్యం అయింది. సమాచారం అందుకున్న షాద్ నగర్ ఎస్సై సుశీల సంఘటన స్థలానికి చేరుకున్న దర్యాప్తు చేస్తున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం లింగారెడ్డి గూడ గ్రామం ఐడియల్ స్కూల్ వద్ద కుళ్లిపోయిన స్థితిలో గుర్తు తెలియని మహిళా శవం లభ్యమైనట్లు తెలిపారు. మహిళా వయసు దాదాపు 35 సంవత్సరాలు ఉండవచ్చు అన్నారు. అదేవిధంగా మహిళా మృతి చెంది దాదాపు నాలుగు నుంచి అయిదు రోజులు కావచ్చు అని అంచనా మృతి చెందిన మహిళ ఎరుపు రంగు చీర ధరించి ఉన్నట్టు అదే విధంగా ఎడమ చేతికి గాజు, చెప్పులు లభ్యమైనట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన మహిళ యొక్క వివరాలు తెలిస్తే షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

# జర్నలిస్టు కారు ధ్వంసం కేసులో నిందితులను గుర్తించండి

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేశ్**

**షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణను కలుసుకున్న షాద్ నగర్ జర్నలిస్టులు**

**తప్పకుండా న్యాయం చేస్తామని స్పష్టం చేసిన ఎసిపి లక్ష్మీనారాయణ**

సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :



షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా (కేపీ) కారును అర్ధరాత్రి ధ్వంసం చేసిన కేసులో నిందితులను గుర్తించాలని మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. లక్ష్మీనారాయణను కోరారు. మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఎసిపిని కలుసుకొని వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు కేపీ కారు ధ్వంసం ఘటనపై రోజురోజుకు ఆయా రాజకీయ పార్టీలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విచారణ త్వరగా సజావుగా చేపట్టి నిందితులను గుర్తించాలని ఎసిపి దృష్టికి తెచ్చారు. మీడియాపై పథకం ప్రకారం దాడులు నిర్వహించేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకొని మీడియా స్వేచ్ఛను కాపాడాలని ఏసిపిని కోరారు. ఈ సంఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని కొంతమంది కేసు పక్కదారి పడుతుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అసలు వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దాడి ఎవరు చేశారు ఎందుకు చేశారు చట్ట ప్రకారంగా ప్రజలకు వివరించి ఈ సంఘటనకు బాదులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఏసీపిని కోరారు. జర్నలిస్ట్ కేపీపై జరిగిన దాడిని కొన్ని రాజకీయ పార్టీలు కూడా తమకు అనువుగా మలుసుకొని రాజకీయం చేయాలని కొందరు చూస్తున్నారని వాస్తవాలు వెలుగు చూస్తే ఈ కేసు లో బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

**విచారణ జరుగుతుంది.. న్యాయం చేస్తాం- ఎసిపి లక్ష్మీనారాయణ**

జర్నలిస్ట్ కేపీ కేసు విచారణలో ఉందని సీఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది అన్ని సాక్షాధారాలు సేకరిస్తున్నారని తప్పకుండా నిందితులను గుర్తిస్తామని ఏసిపి లక్ష్మీనారాయణ మీడియా ప్రతినిధులకు స్పష్టం చేశారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసు విచారణలో ఉందని వాస్తవాలు తెలుసుకుంటున్నామని పూర్తి సాక్షాదారాలతో ఈ కేసును పరిశోధించి బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు మీడియాపై దాడులు జరగకుండా పోలీసులు రక్షణ కల్పిస్తారని ఇందులో ఎలాంటి సందేహం లేదని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. పోలీసులు చేపడుతున్న విచారణకు అందరు సహకరించాల్సిన అవసరం ఉందని లక్ష్మీనారాయణ తెలిపారు. త్వరలోనే నిందితులను గుర్తిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజీవ్ కుమార్, లక్కాకుల రమేష్ కుమార్ మన్సూర్ అలీ ఖాన్ , నరసింహ రెడ్డి, మహా టీవీ మోయిజ్, ప్రైమ్ నైన్ ఆంజనేయులు, బిఆర్కె న్యూస్ చందు, మోయిజ్, ఇక్బాల్, కాలేద, ఆర్ టి వి సాయినాథ్ రెడ్డి, రాజ్ న్యూస్ రాకేష్, జ్యోతి మహేష్, పోలీస్ నిఘా కృష్ణ, ఎస్ బి బాలు, రవి, మల్లేష్, దర్శనం శంకర్, మేఘా శ్రీహరి, గిరిబాబు, బూర్గుల రమేష్ , జగన్, కలిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

# కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి**

మణుగూరు జూలై 29 సామాన్యుడి అస్త్రం:




మణుగూరు మండల పరిధిలోని రేగులగండి గ్రామ ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్నారని,ఆదివాసీల మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆయన అన్నారు. రేగులగండి గ్రామం ఏర్పడి 45 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఆదివాసీల గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో పాలక యంత్రాంగం వైఫల్యం చెందారని ఆరోపించారు. కూనవరం గ్రామ పంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్న రేగుల గండి గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేక ఆదివాసీలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు అనారోగ్య సమస్యలు వస్తే ఆదివాసీలు కూనవరం వరకు రోగులను మంచంపై మోసుకొచ్చే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అంతర్గత రహదారులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఐటిడిఏ ద్వారా సోలార్ ఏర్పాటు చేశారని సోలార్ కూడా మూడు సంవత్సరాల నుండి మరమ్మత్తులకు గురికావడంతో ఆదివాసీలు అంధకారంతో కున్నారిల్లుతున్నారని రాత్రి సమయంలో పిల్లాపాపలతో భయాందోళనకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు పాఠశాల చుట్టూ మడుగులుగా ఏర్పడి నీరు నిలవడంతో అందులో దోమలు వృద్ధిచెంది పాఠశాలలో చదువుకుంటున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు అట్టి దోమలు కుట్టడంతో విష జ్వరాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. అదే పాఠశాలలో చదువుకుంటున్న బాలుడు విష జ్వరంతో మృతి చెందినటువంటి సంఘటన కూడా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. పరిష్కరించని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నైనారపు నాగేశ్వరరావు, బండారి సారిక, గుండి భీమయ్య, కారం భీమయ్య, గంగరాజు, దేవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ...



సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వావిలాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు 'మోడీ కానుక'గా మంగళవారం బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు స%శీ%పెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరి ఈశ్వర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్ఫూర్తితో, వికసిత్ భారత్ లక్ష్యంగా సాగుతున్న నవ భారతంలో విద్యార్థుల భవిష్యత్తుకు దూరం అనేది విద్యకు అడ్డుకాకూడదనే సదుద్దేశంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 20వేల సైకిళ్ల పంపిణీకి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే ఇతర తరగతి విద్యార్థులకు 'మోదీ కిట్స్' పేరుతో బ్యాగ్, వాటర్ బాటిల్, పుస్తకాలు అందివ్వాలని నిర్ణయించామని తెలిపారు. పేదరికం వల్ల చదువుకు దూరమయ్యే వేల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ ప్రయత్నాలు భరోసానిస్తాయని నాయకులు ఆశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరగోని రాజన్న, మేడిపల్లి సమ్మయ్య ,కొండ హరీష్, రాగల మహేష్, బాసాని సత్యం, తుడి గణేష్, రుద్రవరం శివానంద చారి పాల్గొన్నారు.

## సైదాపూర్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**మన విద్యార్థులను ఎలుకలు కొరికిన సంఘటనపై ఆరా తీసిన ఎమ్మెల్యే .**

**సంఘటనపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



కెసిఆర్ ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలు ఏ విధంగా ఉన్నాయి ఇప్పుడు ఎలా ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.తెలంగాణ లో ఇప్పటివరకు గురుకులాల్లో 100కు పైగా పిల్లలు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలో పర్యవేక్షణ లోపం వల్లే ఎలుకలు కొరికాయాని ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు.మీ సొంత పిల్లలను పిల్లలు కరిస్తే ఇలాగే ఉంటారా అంటూ ప్రిన్సిపాల్ మీద ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే , విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకూడదని, అదర్య పడవద్దని బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్క విద్యార్థిపై 1,25,000 వెచ్చించి విద్యార్థుల భవిష్యత్తు కోసం బాటలు వేశారని అన్నారువిద్యార్థులను తమ సొంత పిల్లల్లో చూసుకోవాలని, అన్ని సౌకర్యాలు విద్యని అందించాలని కోరారు. అన్ని రకాల సౌకర్యాలు ఉంటే పిల్లలను ఎలుకలు ఎందుకు కరిచేయో చెప్పాలన్నారు విద్యాశాఖ మంత్రి పదవి ముఖ్యమంత్రి చేతిలో పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన వారికి లక్ష రూపాయల భోజనం పెట్టిన ప్రభుత్వం విద్యార్థుల విషయంలో ఇంత కక్ష సాధింపు ఎందుకు చేస్తుందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఎలుకలు కరిచిన సంఘటనలో బాధ్యత లేకుండా వ్యవహరించిన ప్రిన్సిపల్ రాణిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## నాగుల పంచమి సందర్భంగా నాగేంద్ర స్వామి కి ప్రత్యేక పూజలు.

**కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



నాగుల పంచమి సందర్భంగా హుజురాబాద్ పట్టణం కొత్తపల్లి శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అనంతరం ఆ స్వామి దయతో పాడి పంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య , సంధమల్ల బాబు , హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులూ , కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సిద్దిపేట జిల్లాలో పార్టీ సంస్థాగత నిర్మాణం, పార్టీ పటిష్టతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ముఖ్యంగా పేదల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు వారి దరిచేర్చితేనే కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. త్వరలోనే సిద్దిపేట జిల్లాలో పర్యటించి సమస్యలు తెలుసుకోనున్నట్లు ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తేవాలని, ఇందుకోసం పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి లోని నాగేంద్ర స్వామి దేవాలయంలో నాగుల పంచమి సందర్బంగా ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు ..

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని కొత్తపల్లి శ్రీ నాగేంద్రస్వామి దేవాలయాన్ని నాగుల పంచమిని పురస్కరించుకొని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి - శాలిని సతీ సమేతంగా, వేలాదిమంది భక్తుల తో ఆలయాన్ని సందర్శించి పుట్టకు పాలు పోసి, నవరస అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి పందిళ్ళ భాస్కర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే దంపతులకు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద ప్రత్యేక కల్యాణ మండపాన్ని నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇంతకుముందు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కూడా సందర్శించి ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తారని హామీ ఇచ్చినట్లు పూజారి భాస్కర్ శర్మ తెలిపారు. తెలంగాణలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తర్వాత కృషి చేస్తామని ఎమ్మెల్యే దంపతులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులూ పాల్గొన్నారు .

## నిరుపేద కుటుంబాలకు సహాయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులూ పత్తి కృష్ణ రెడ్డి

సామాన్యుడి అస్త్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ :



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఇటీవల మరణించిన నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు.పత్తి కృష్ణారెడ్డి సహాయన్నీ అందించారు. జమ్మికుంట 21 వార్డు లో కూలీ పని చేస్తూ కుటుంబం పోషిస్తున్న మొలుగూరి మొగిలి అనారోగ్య కారణాలతో మరణించగా ఈరోజు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యంను అందించి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియచేసారు జమ్మికుంట కృష్ణా కాలని లో నివసిస్తున్న రాముల లింగయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది.మరణించిన కుటుంబాలు పత్తి కృష్ణా రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, అకినపల్లి శ్యామ్ మరియు యూత్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది..